# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షా సమావేశం నిర్వహించిన

**–అదనపు కలెక్టర్ నర్సింగ రావు**




గద్వాల ఆగస్టు 01 (వుదయం ప్రతినిధి): జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జాప్యం కాకుండా త్వరగా పూర్తయ్యేలా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ హాల్ నందు ఇందిరమ్మ ఇండ్లు పురోగతి పై అలంపూర్ నియోజకవర్గ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో పంచాయతీ కార్యదర్శులు, అసిస్టెంట్ ఇంజనీర్లు, వార్డ్ అధికారులు లబ్ధిదారులతో ప్రత్యక్షంగా కలసి, నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్థలాల్లో వెంటనే మార్కింగ్ చేసి, ఫోటోలు తీసి అప్‌లోడ్ చేయాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందని తెలిపారు. లబ్ధిదారులు కేవలం కూలీ, ట్రాక్టర్ రవాణా ఛార్జీ మాత్రమే చెల్లించాలన్నారు. ఇళ్ల వివరాలను 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్' పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అన్ని మండలాలలో పోస్టల్ పింఛన్ పంపిణీ కూడా నిబంధనల మేరకు సమయానికి, పారదర్శకంగా జరగాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్‌లో వివరాలను ఆన్‌లైన్ నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, డీపీఓ నాగేంద్రం, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయితీ సెక్రటరీలు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఫ్రైడే ను డ్రైడే గా చేయాలి

**–ప్రోగ్రాం ఆఫీసర్ రాజు**



అలంపూర్ ఆగస్టు 01 (వుదయం ప్రతినిధి): ప్రతి శుక్రవారంను విధిగా డ్రైడే గా నిర్వహించాలని ప్రోగ్రాం ఆఫీసర్ రాజు తెలిపారు. శుక్రవారం పర్దిపురం గ్రామంలో సీజనల్ వ్యాధుల గురించి ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు. ప్రజలకు చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. గ్రామాలలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండి జ్వరాలు డయేరియా వంటివి రాకుండగా చూసుకోవాలని సూచించారు. ఇంట్లో నిలువ నీరు లేకుండా, ఇంటిని శుభ్రంగా ఉంచి వారానికి ఒకసారి నీటి డబ్బాలు, డ్రములు శుభ్రపరచాలి. పాత టైర్లు, కొబ్బరిచిప్పలు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ కప్పులు, టీ కప్పులు తొలగించాలని అన్నారు. కిటికీలు, డోర్లకు దోమల జాలీలు అమర్చుకోవాలి. ఇంటి పరిసరాల్లో శుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్ లు కవిత, తిప్పమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెవెన్యూ అటవీ భూ సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి

**–జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి ఆగస్టు 01(వుదయం ప్రతినిధి): రెవెన్యూ, అటవీ భూ సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో కాటారం, మల్హార్, మహా ముత్తారాం, మహాదేవపూర్ మండలాలలో నెలకొన్న రెవెన్యూ, అటవీ శాఖల భూ సమస్యలపై రెవెన్యూ, అటవీశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో అటవీ, రెవెన్యూ భూముల సమస్యల పరిష్కారానికి సంయుక్త సర్వే నిర్వహించి హద్దులు కేటాయించాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ, అటవీ శాఖల మధ్య సమన్వయం వల్ల భూముల వివాదాలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యను పరిష్కరించేందుకు ఇరువురు శాఖల అధికారులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి మండలానికి చెందిన వివాదాస్పద భూముల వివరాలను సమగ్రంగా విశ్లేషించి, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే స్థలాన్ని సందర్శించి భౌగోళిక పరంగా పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎఫ్డిఓ సందీప్ రెడ్డి, ఆయా మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**–ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జ్యోతి.**



ఖానాపురం ఆగస్టు 1 (వుదయం ప్రతినిధి): సీజనల్ వ్యాధులపై ప్రజలు అక్రమంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ జ్యోతి మండల ప్రజలకు తెలిపారు. మండలంలోని మనుబోతులగడ్డ, ధర్మరావుపేట గ్రామాలలో హెల్త్ క్యాంపు నిర్వహించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తెలిపారు. ఈ సందర్భంగా వైద్య అధికారి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ దగ్గు జలుబు తదితర వ్యాది లక్షణాలు వచ్చిన వెంటనే సంబంధిత ఆశా కార్యకర్తలనుగాని ఏఎన్ఎంలనుగాని వైద్య సిబ్బందిని సంప్రదించాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ నంద, హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, ఏఎన్ఎంలు రాగం సునీత, పరోషిని, సుజాత,హెల్త్ అసిస్టెంట్ గొడిశాల భాస్కర్, ఆశా కార్యకర్తలు దేవేంద్ర, విజయ, పద్మజ, పవిత్ర, చిట్టి, సుజాత, కార్యదర్శులు కల్పన ,అనిత, గ్రామపంచాయతీ సిబ్బంది చంద్రయ్య, రాజు, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపూర్ ఎంపీడీవో గా రవీంద్రనాథ్ బాధ్యతలు స్వీకరణ



జయశంకర్ భూపాలపల్లి ఆగస్టు 01(వుదయం ప్రతినిధి): మహాదేవపూర్ ఎంపీడీవో గా ఏ. రవీంద్రనాథ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మహాదేవపూర్ ఎంపీడీవో గా విధులు నిర్వహించి ఎన్నికలకు ముందు బదిలీ పై వెళ్లి మళ్లీ మహాదేవపూర్ ఎంపీడీవో గా బాధ్యతలను స్వీకరించారు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎంపీడీవోను వివిధ గ్రామపంచాయతీల కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రసాద్, ఏపీఓ సునీత,గ్రామపంచాయతీల కార్యదర్శులు,కల్పన, సత్యనారాయణ, సమ్మయ్య, మంజూర్, అంజలి, రమేష్, ఉపాధి హామీ ఈ సి, శ్రీనివాస్, టీ ఏ, తిరుపతి, తోపాటు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో కార్మికుల పొట్టని కొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

**–కాంగ్రెస్ ప్రభుత్వంఆటో కార్మికులను తక్షణమే ఆదుకోవాలి**

**–ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సంకు రమేష్**



ఆగస్టు 1 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో ఆటో అడ్డా కార్మికుల సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశానికి ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రమేష్ అధ్యక్షతన జరిగిన అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సంకు రమేష్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడం వల్ల ఆటో కార్మికులకు జీవన ఉపాధి దెబ్బతిన్నదని తక్షణమే ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికులకు సంవత్సరానికి 12000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిందని తక్షణమే ఆటో కార్మికులకు ప్రభుత్వ హామీని అమలు చేయాలని కోరారు అలాగే ఆటో కార్మికులకు పట్టణాలలో ఆటో స్టాండ్ కొరకు స్థలం కేటాయించి సౌకర్యాలు కల్పించాలని కోరారు అలాగే ఆటో విడివిభాగాలపైన పన్ను శాతం తగ్గించి ఆటో కార్మికులు ఆదుకోవాలని ఆయన కోరారు ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డుఏర్పాటు చేసి సంక్షేమ పథకాల అమలు చేయాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో రమేష్,రామకృష్ణ, గట్ల కుమారస్వామి, పందూరి ప్రసాద్, ఈ సర్ల శివకుమార్, సుంకేల్లి వెంకటేశ్వరరావు, ఏడవలి వెంకటేశ్వరరావు, ఎస్.కె మౌలాలి, తదితరులు పాల్గొన్నారు

# మధిర రైల్వే స్టేషన్ ను పరిశీలించిన డిఆర్ఎం



మధిర ఆగస్టు 1 ( వుదయం ప్రతినిధి) అమృత్ భారత్ రైల్వే స్టేషన్ పథకం కింద ఎంపికైన మధిర రైల్వే స్టేషన్ ను శుక్రవారం రోజు దక్షిణ మధ్య రైల్వే డిఆర్ఎం గోపాల కృష్ణన్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వేఉన్నతాధికారులు మధిర రైల్వే స్టేషన్ ను అభివృద్ధి పరిచేందుకు నూతనంగా రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను చూపించి ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపడుతున్నామనే విషయాలను డిఆర్ఎంకు వివరించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం రైల్వే స్టేషన్ ను పూర్తిగా పరిశీలించారు. అమృత భారత్ పథకం కింద మధిర రైల్వే స్టేషన్ ఎంపికై 25 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్న పనులను ఆయన పూర్తిస్థాయిలో పరిశీలించారు. 1వ, రెండవ,మూడవ ప్లాటుఫారంల వైపు రూపొందించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి ఎప్పుడు కల్లా పూర్తవుతుందో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మూడో లైన్ పనులను పరిశీలించారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు, మధిర రైల్వే సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నిదానమే ప్రదానం

**– సీఐ రాజేష్ నాయక్**



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి ): డోర్నకల్: ప్రజా భద్రతే మా ధ్యేయమని స్థానిక సీఐ రాజేష్ నాయక్ అన్నారు. మై ఆటో ఇస్ సేఫ్ అవగాహన కార్యక్రమం ఓ వేడుకల వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఆటో డ్రైవర్ కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అపరిచితులు ఆటోల్లో నిషేధిత పదార్థాల తరలించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ముఖ్యంగా మహిళ ప్రయాణికుల గమ్యస్థానానికి భద్రంగా చేర్చాలని పేర్కొన్నారు. ప్రతి ఆటోకు క్యూఆర్ కోడ్ కలిగి ఉండాలని అన్నారు. డ్రైవర్ వాహన వివరాలు పొందుపరిచి ఉంటాయని తెలిపారు. లక్ష రూపాయల ప్రమాద బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుందని తెలియజేశారు. ఎస్సై వంశీధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# విష్ణుపురి కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజ కార్యక్రమం పాల్గొన్న తుంగతుర్తి. రవి

**–అర్హులెవరైనా దరఖాస్తు చేసుకోని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చిన తుంగతుర్తి రవి**



మేడిపల్లి ఆగస్టు 1 ( వుదయం ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ విష్ణుపురి కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంటి వద్ద శుక్రవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి ముఖ్య అతిథిగా హాజరై, భూమిపూజ కార్యక్రమం లో పాల్గొని, లబ్ధిదారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ."ఇంకా ఇల్లు లేని అర్హులెవరైనా మిగిలి ఉంటే, వారు తప్పకుండా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దరఖాస్తు చేయాలి. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హునికి అందాలన్నదే మా సంకల్పం. ఈ ఇళ్ల ద్వారా పేదవారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ రేఖ, విష్ణుపురి కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు అమర్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# భూ నిర్వాసిత రైతులకు చెక్కుల పంపిణీ



నారాయణపేట టౌన్ ఆగస్టు 01(వుదయం ప్రతినిధి): నారాయణపేట– కొడంగల్ ఎత్తిపోతల పథకంలో బాగంగా భూములు కోల్పోతున్న రైతులకు ఆర్డిఓ రామచంద్రరావు శుక్రవారం చెక్కులను పంపిణీ చేశారు. దామర గిద్ద మండలం లింగ రెడ్డి పల్లి గ్రామస్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి భూములను ప్రభుత్వానికి అప్పగించినందుకు వారికి ప్రభుత్వం తరఫున చెక్కులను పంపిణీ చేసినట్లు ఆర్డిఓ తెలిపారు. లింగారెడ్డిపల్లిలో 1.33 ఎకరాలలో 11 మంది రైతులకు రూ.26,27,364 లక్షల రూపాయలు విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల ఈ ప్రాంత రైతుల కళ అయిన ఈ ప్రాజెక్ట్ కింద మా భూములు కోల్పోయిన వేల మంది రైతులకు లబ్ధి చేకూరుతుంది కాబట్టి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మా భూములు ప్రభుత్వానికి అప్పజెప్పడం జరిగిందని అలాగే ఇంత త్వరగా చెక్కులు ఇప్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి కి, నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నారాయణ పేట మార్కెట్ కమిటీ చైర్మన్ శివరెడ్డి , మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి ,ఇదప్ప, శ్రీనివాస్, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు మాధవరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు వినోద్ కుమార్, రంజిత్, కుమ్మరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# శిక్షణా శిబిరాలకు హాజరైన మండల బిజెపి అధ్యక్షుడు రాధారపు అశోక్.



ఖానాపురం ఆగస్టు 1 (వుదయం ప్రతినిధి):భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలోని 10 జిల్లాల మండల, డివిజన్ అధ్యక్షుల ప్రశిక్షణ శిబిరంలు వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించగా రెండవ రోజు మండల బీజేపీ అధ్యక్షుడు రాధారపు అశోక్ హాజరైనట్లు తెలిపారు. ఈ శిక్షణ శిబిరంకు ఆరు మండల అధ్యక్షులు హాజరైనట్లు ఆయన తెలిపారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో భాజపా పార్టీ సత్తా చాటుతుంది.

**–భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు చిట్నేని రఘు**



మెట్ పల్లి ఆగస్టు 01 (వుదయం విలేఖరి) రాబోయే స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటుతుందని అధికార కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న విధానాలకు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు బుద్ధి చెబుతారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు చిట్నేని రఘు అన్నారు మెట్పల్లి పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పడకేసిందని వర్షాకాలం కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో దోమల బెడదతో పాటు ఇతర సమస్యలతో ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు రానున్న రోజుల్లో సర్పంచ్ ఎంపీటీసి ఎన్నికలు నిర్వహిస్తే గ్రామీణ ప్రాంతాల్లో బిజెపికి క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు ఉండడంతో పోటీ చేసిన ప్రతి వద్ద గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు అధికార పార్టీ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ సంవత్సర కాలంలోనే వ్యతిరేకత వచ్చిందని అందుకు ఉదాహరణ గాని రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన అన్నారు దీంతో పాటు గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఇప్పుడు కాంగ్రెస్ బిజెపి మధ్యనే పోటీ ఉంటుందని ఆయన పేర్కొన్నారు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలు గమనిస్తున్నారని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత ఎంతో ముందు చూపుతో బిజెపి పార్టీకి మొగ్గు చూపుతున్నారన్నారు స్థాయి నాయకులు భారతీయ జనతా పార్టీకి పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారని నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో పసుపు బోర్డు రావడం రైతుల్లో ఆనందం వెల్లులిసిందని రానున్న రోజుల్లో ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా అటు ప్రజలకు రైతులకు అందిస్తామని ఆయన అన్నారు అత్యధిక మెజార్టీలతో అత్యధిక స్థానాలు భారతీయ జనతా పార్టీ స్వాధీనం చేసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు చిట్నేని రఘు తో పాటు బిజెపి నాయకులు కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ మెట్పల్లి పట్టణ బిజెపి అధ్యక్షులు బొడ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సంజయ్ రైతు వేదిక బహిరంగ చర్చకు సిద్ధమా.

**-కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి**
**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం**
**-పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్**



కోరుట్ల ఆగస్టు 01 (వుదయం ప్రతినిధి) యూరియా పంపిణీ పై అసత్యపు ఆరోపణలు ఆరోపణలు చేస్తూ అబద్ధ ప్రచారాలతో కోరుట్ల నియోజకవర్గ రైతాంగాన్ని అయోమయానికి గురి చేస్తున్న కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తేదీ 2 8 2025 శనివారం కోరుట్ల మండలం అయిలాపూర్ రైతు వేదికలో నిర్వహించ తలపెట్టిన బహిరంగ చర్చకు సిద్ధం కావాలని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పత్రిక ముఖంగా సవాల్ విసిరారు శనివారం అయిలాపూర్ రైతు వేదిక వద్ద నిర్వహించబోయే బహిరంగ చర్చకు రావాలని మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్లు డిమాండ్ చేశారు కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శనివారం అయిలాపూర్ రైతు వేదికలో జరిగే చర్చకు రావాలని కోరారు లేదంటే మరో తేదీ టైం మీరే ఫిక్స్ చేయండి నియోజకవర్గంలో ఎక్కడైనా బహిరంగ చర్చకు వేము సిద్ధంగా ఉన్నామన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరు వెంకటేష్ గౌడ్ బీసీ సెల్ మండల అధ్యక్షులు ముక్కెర లింబాద్రి కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బొల్లె నర్సయ్య వెంకటేశ్వర దేవాలయ చైర్మన్ ఏతిరాజం నర్సయ్య యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి శ్రీరాముల అమరేందర్ ఏఆర్ అక్బర్ ముంజ రాజా గౌడ్ చిట్యాల లక్ష్మీనారాయణ ఎండి వాసిద్ ఎం ముజీబిద్ ఎం ఆయూబ్ ఆరెల్లి వెంకటేష్ మేదరి లక్ష్మణ్ ఏనుగు రాకేష్ రెడ్డి కటుకం దివాకర్ నెమూరి భూమయ్య ఎండి రసూల్ ఎండి నజ్జు గుగ్గిల సురేష్ తోట మహేష్ ముంబై రమేష్ రాకేష్ న్యామతాబాద్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# క్రీడల ద్వారానే చెడు వ్యసనాలకు చెక్.

**-జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**
**-ప్రతి ఒక్క క్రీడాకారుడు యాంటీ డ్రగ్స్ వారియర్ గా పని చేయాలి.**
**-జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతకు మెగా వాలీబాల్ టోర్నమెంట్.**





జగిత్యాల ఆగస్టు 01 (వుదయం ప్రతినిధి) మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పై యువతకు అవగాహన కలిగించాలనే ఉద్దేశంతో శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్ జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి టోర్నమెంట్ సూచికగా బెలూన్ల ను గాల్లోకి వదిలి టోర్నమెంట్ ను ప్రారంభించారు అనంతరం ఎస్పి మాట్లాడుతూ జిల్లా పోలీసులకు యువతకు సత్సంబంధాలు మెరుగుపరచాలని జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగిందని గడిచిన కొన్ని రోజులుగా పోలీస్ స్టేషన్ సర్కిల్ స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించి గెలుపొందిన వారిని శుక్రవారం జిల్లా స్థాయిలో నిర్వహించడం జరిగిందన్నారు గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగాన్ని నిరోధించేందుకు అవగాహన పెంచే ఉద్దేశ్యంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతను సరైన మార్గంలో ఉంచాలనే లక్ష్యంతో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహించడం జరిగిందన్నారు యువత తమ ఆలోచనలు సరైన దిశలో వినియోగించుకోవాలని సామాజిక బాధ్యతతో ముందడుగు వేయాలని సూచించారు టోర్నమెంట్లో పాల్గొన్న ప్రతి ఒక్క క్రీడాకారుడు యాంటీ డ్రగ్స్ వారియర్ గా పని చేసి డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడంలో కృషి చేయాలని సూచించారు యువకులు చెడు అలవాట్లకు ఇతర చెడు మార్గాల వైపు మరలకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉద్యోగాలు సంపాదించి తమ తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు ఈ సందర్భంగా యువత చే మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉంటామని అదే విధంగా తమ చుట్టుపక్కల ఉండే వారికీ మాధకద్రవ్యాల వినియోగం వాళ్ళ కలిగే అనర్థాల గురించి వివరిస్తామని జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి తన వంతు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేపించారు ఈకార్యక్రమంలో ఎస్ బి డిఎస్పీ వెంకటరమణ సైబర్ క్రైమ్ డిఎస్పీ వెంకటరమణ జగిత్యాల మెట్పల్లి డిఎస్పీ లు రఘు చందర్ రాములు రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్ వేణు సైదులు డిసిఆర్బి ఎస్బి సిసిఎస్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్ ఆరిఫ్ అలీ ఖాన్ శ్రీనివాస్ సిఐ లు అనిల్ కుమార్ సుధాకర్ కరుణాకర్ రామ్ నర్సింహారెడ్డి సురేష్ ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది క్రీడాకారులు పాల్గొన్నారు

# తల్లిపాల వారోత్సవం.





మెట్ పల్లి ఆగస్టు 01 (వుదయం విలేఖరి) మెట్ పల్లి లయన్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవం సందర్భంగా మెట్ పల్లి పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణి చేశారు అనంతరం డాక్టర్ అమరేశ్వర్ కి ఇటీవల అవార్డు రావడం సందర్భంగా ఆయనను సన్మానించారు అలాగే ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు బాలింతలు తల్లులకు సేవ కార్యక్రమంలో పాల్గొన్న ఆస్పత్రి వైద్యులను సన్మానించారు అనంతరం అధ్యక్షులు వెల్మల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ శుక్రవారం తల్లిపాల వారోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్ల పంపిణీ అలాగే సేవా చేస్తున్న డాక్టర్ల ను సన్మానించడం జరిగిందని తెలిపారు పిల్లలకు తల్లిపాలు ఎంతో బలంగా ఉంటాయని విటమిన్స్ లోపాలు లేకుండా పిల్లలు ఉంటారని ప్రతి ఒక్క బాలింత తల్లులు పిల్లలకు పౌష్టికాహారమైన తల్లిపాలు ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు కార్యదర్శి జైపాల్ రెడ్డి కోశాధికారి వేములవాడ చంద్రశేఖర్ ఇల్లెందుల శ్రీనివాస్ నాంపల్లి వేణుగోపాల్ జోగ జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# కోమనపల్లి గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా రీ సర్వే కోమనపల్లి గ్రామమునకు భూ రికార్డులు.

**-నక్ష సేత్వార్ కల్పించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల ఆగస్టు 01 (వుదయం ప్రతినిధి) శుక్రవారం జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొమనపల్లి గ్రామం పైలట్ ప్రాజెక్ట్ (రీ-సర్వే) పై తెలంగాణ రాష్ట్ర సిసిఎల్ఎ కమిషనర్ లోకేష్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ కొమనపల్లి గ్రామ రైతులతో ముఖా ముఖి చర్చించారు పైలట్ ప్రాజెక్ట్ గురించి వారి యొక్క సూచనలు తెలుసుకోవడం జరిగింది అట్టి గ్రామ రీ-సర్వే చేసినందుకు మా రికార్డు లేని గ్రామాలకు నక్షా సేత్వర్ కల్పిస్తున్నందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు కలెక్టర్ బి సత్యప్రసాద్ ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేయు సమయంలో ఈఈ ఇరిగేషన్ పంచాయతీ రాజ్ వారిని కెనాల్ రోడ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ జగిత్యాల ఏడి సర్వే వెంకటరెడ్డి తహసీల్దార్ సుజాత బీర్పూర్ ఈఈ ఇరిగేషన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# నీట్ పిజి పరీక్షకి ఏర్పాట్లు పూర్తి జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు




కోదాడ టౌన్ ఆగస్టు 01 (వుదయం ప్రతినిధి))నీట్ పి జి పరీక్షకి ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శుక్రవారం కోదాడ లోని సన ఇంజనీరింగ్ కళాశాల నందు నీట్ పిజి పరీక్ష ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఈ నెల మూడవ తేదీ ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నీట్ పిజి పరీక్ష జరుగుతుందని, ఉదయం 7:00 గంటల నుండే పరీక్ష హాల్ లోకి అనుమతిస్తారని తెలిపారు. కోదాడ సన ఇంజనీరింగ్ కళాశాల నందు 50 మంది, సూర్యాపేట ఎస్ వి ఇంజనీరింగ్ కళాశాల నందు 180 మంది అభ్యర్థులు పరీక్ష రాయబోతున్నారని తెలిపారు. కోదాడ సన ఇంజనీరింగ్ కళాశాల నందు పరీక్ష రాసే వారికి 50 కంప్యూటర్లతో పాటు అదనంగా 20 కంప్యూటర్లు సిద్ధం చేసామని, సి సి కెమెరా లు పని చేస్తున్నాయని తెలిపారు. పరీక్ష కేంద్రంలో జామర్లు ఏర్పాటు చేశామని, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి లేదని ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ వాజీద్ అలీ, కాలేజీ ప్రిన్సిపల్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాలు పిల్లలకు అమృతం

**-కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి**



కోరుట్ల ఆగస్టు 01 (వుదయం ప్రతినిధి) తల్లిపాలు పిల్లల ఆరోగ్యానికి అమృతం అని కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి అన్నారు శుక్రవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా లయన్స్ క్లబ్ కోరుట్ల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రిలో గర్భిని భారీతల కోసం పండ్లు బ్రెడ్లు వంటి పోషక పదార్థాలను ఉచితంగా అందజేశారు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ హెల్త్ వర్కర్స్ క్లబ్ సభ్యులు చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి ముఖ్యమైనవి అనే విషయాన్ని క్లబ్ సభ్యులు వివరించారు తల్లిపాల వల్ల శిశువుల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని శారీరక మానసిక అభివృద్ధి బలపడుతుందన్నారు ప్రతి తల్లి పాలను మొదటి ఆరు నెలలపాటు తప్పకుండా అందివ్వాలని సూచించారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యుల సేవలను వైద్యులు కొనియాడారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి నాయకులు గుంటుక చంద్ర ప్రకాష్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు గుంటుక సురేష్ బాబు ఆడెపు మధు అల్లాడి ప్రవీణ్ మంచాల జగన్ గంగాధర్ కళ్లెం గంగారెడ్డి తునికి రాజేష్ ప్రభుత్వ ఆసుపత్రి సుపరెండెంట్ డాక్టర్ సునీత రాణి వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# అష్టలక్ష్మి దేవాలయంలో కొనసాగుతున్న శ్రావణమాస వేడుకలు





కోరుట్ల ఆగస్టు 01 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శ నగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రావణమాస వేడుకల్లో భాగంగా అమ్మవారికి పసుపు కొమ్ములతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీపెరంబదూరి శ్రీనివాస్ లు మాట్లాడుతూ మహిళల సౌభాగ్య వృద్ధికై శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా పసుపు కొమ్ములతో అర్చనా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు మహిళలు నిండు నూరేళ్లు సౌభాగ్యంతో ఉండాలని సంకల్పంతోనే ఇట్టి పసుపు కొమ్ములతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు అనంతరం ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రావణ మాస వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకుడు బూరుగు రామస్వామి గౌడ్ సుభద్ర దంపతుల తో పాటు ఎలిశెట్టి భూమారెడ్డి ముత్యాల గంగాధర్ పురుషోత్తం కోటగిరి మహేష్ ఇల్లెందుల వెంకట్రాములు వెంకటేశ్వరరావు చిలుక గంగాధర్ భూమయ్య చందు శ్రీనివాస్ శేఖర్ మనోహర్ సతీష్ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీపేరంబదూరి శ్రీనివాస్ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పరిశీలన.

**-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**






జగిత్యాల ఆగస్టు 01 (వుదయం ప్రతినిధి) శుక్రవారం జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం కస్తూర్బా గాంధీ విద్యాలయం ను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను నేర్పించాలని ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారువిద్యార్థులను క్రమశిక్షణ పద్ధతిలో నడిపించాలని విద్యార్థిలతో కలిసి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మధ్యాహ్న భోజనం చేశారు విద్యార్థులకు మంచి భోజనం అందించాలని కస్తూర్బా గాంధీ విద్యాలయం పాఠశాలలో 8వ తరగతిలో విద్యార్థులకు గణిత బోధన విధానాన్ని టీచర్ గా వ్యవహరించడం జరిగింది ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు లీనరీ ఈక్వేషన్స్ పై సమస్యలకు సాధన బోర్డుపై చేసి సమాధానములను తెలుసుకున్నారు జిల్లా కలెక్టర్ అడిగిన ప్రశ్నలకి విద్యార్థులు చురుకుగా సమాదానాలు ఇవ్వడం జరిగింది బ్రైటర్ మైండ్ క్లాస్ విని విద్యార్థులు కళ్లకు గంతలు కట్టుకొని రంగులను గుర్తించడం ఒక అపరిచిత వ్యక్తి తను వేసుకున్న దుస్తులను సైతం రంగులను గుర్తు పట్టి చెప్పడం జరిగింది ఇట్టి విషయముపై జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ విద్యార్థులను అభినందించారు పరిసరాలు పరిశుభ్రత తప్పకుండా పాటించాలని విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనం అందించాలని పాఠశాల లో కిచెన్ గార్డెన్ పరిసరాలను పరిశీలించి అన్ని వసతులు బాగుండేలా అని స్పెషల్ ఆఫీసర్ ని అండ్ సిబ్బందిని అధికారులను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ జిల్లా విద్యాధికారి కే రాము తహసిల్దార్ ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# బిసి డిక్లరేషన్ పేరిట బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి నిరసిస్తు బిజెపి పార్టీ ఓబీసీ మోర్చా ధర్నా



ఊర్కొండ న్యూస్ 01 (వుదయం ప్రతినిధి):కామరెడ్డి బిసి డిక్లరేషన్ పేరిట బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి నిరసిస్తు బిజెపి పార్టీ ఓబీసీ మోర్చా ధర్నా చేపట్టడం జరిగింది తేది 2/8/25 శనివారం హైద్రాబాద్ ఇందిరా పార్క్ వద్ద సమయం ఉదయం 10గంటలకు, నిర్వహిస్తున సభకు సంబంధించిన మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నేడు రాజ్య సభ సభ్యులు కృష్ణాయ పాటు Obc మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ పాటుగా పాల్గొన్న నాగర్ కర్నూల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు నిరంజన్ గౌడ్ మీడియా సమావేశంలో పాల్గొనడం జరిగింది.. ఈ యొక్క కార్యక్రమానికి ఓబీసీ నాయకులు కార్యకర్తలు, బిజెపి నాయకులు కార్యకర్తలు కుల సంఘ నాయకులు మేధావులు మహిళలు వేలాదిగా పాల్గొని కామారెడ్డి బిసి డిక్లరేషన్ ధర్నాను విజయ వంతం చేయాలని కోరడం జరిగింది.బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు వాగుల్దాస్ నిరంజన్ గౌడ్ గారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాగర్ కర్నూలు జిల్లా నుండి కూడా బీసీ నాయకులు ప్రజలు రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ యువ నాయకులు బోల్గాం దివాకర్ గౌడ్ దీజీవీ తెలంగాణ యువ నాయకులు టీ అరవింద్ గౌడ్. సీనియర్ నాయకులు విక్రమాచారి తాడం చిన్న .శివ

# ఉచిత నేత్ర వైద్య శిబిరం.



కోరుట్ల ఆగస్టు 01 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల పద్మశాలి కళ్యాణ భవనంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ చారిటబుల్ డాక్టర్ భాస్కర్ మెడికేర్ ఐ ఆసుపత్రి రేకుర్తి వైస్ చైర్మన్ చిదుర సురేష్ సహకారంతో పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గ మహిళా క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు ఇట్టి పరీక్షలకు 84 మంది నిరుపేదలు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోగా అందులో 32 మంది నిరుపేదలకు కంటిచూపు లోపం ఉండగా వారిని రేకుర్తి ఆసుపత్రి కి వారి వాహనంలోనే తరలించి వారికి పూర్తి ఉచిత ఆపరేషన్ నిర్వహించి ఆపరేషన్ అనంతరం తిరిగి ఇంటి వద్ద దింపి వేయడం జరుగుతుందన్నారు ఇట్టి కార్యక్రమాన్ని గుంటుత చంద్ర ప్రకాష్ చేతుల మీదుగా ప్రారంభించబడింది ఈ కార్యక్రమంలో కోటినవి దుర్గా మహిళ అధ్యక్షురాలు గంద్ర రాధిక కార్యదర్శి గుంటుక వందన కోశాధికారి కొత్త లౌక్య గుండుక కవిత అల్లాడి శోభ ఆడెపు కమల కుందారపు ప్రేమలత రుద్ర సుజాత కొండబత్తిని రాధిక గుంటుక సురేష్ బాబు గంద్ర అజేంద్రరావు ఆడెపు మధు పోతాని ప్రవీణ్ అల్లాడి ప్రవీణ్ మంచాల జగన్ ఉషా కిరణ్ కొండ బత్తిని కృష్ణ గుంటుక మహేష్ కొమ్ముల జీవన్ రెడ్డి కొత్త విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ విరమణ ఉద్యోగులకు సన్మానాలు.



జగిత్యాల ఆగస్టు 01 (వుదయం ప్రతినిధి) జిల్లాలో జులై నెలలో ఉద్యోగ విరమణ చెందిన పలువురు ఉద్యోగులను తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానాలు నిర్వహించారు ఆ ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకి తమ అసోసియేషన్ లో సభ్యత్వం కల్పించారు ఈసందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులకు సత్వరంగా పెన్షనరీ ప్రయోజనాలు కల్పించాలని ప్రభుత్వంను కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్ అసోసియేట్ అధ్యక్షులు పిసి హన్మంత రెడ్డి కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు వెలముల ప్రకాష్ రావు ఎండి యాకూబ్ సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# జర్నలిస్టు దామెర రాజేందర్ పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలి

**-ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్**
**-కలెక్టర్ ను కలిసిన జర్నలిస్టు నేతలు**



హైదరాబాద్ఆగస్టు 1 (వుదయం ప్రతినిధి): హన్మకొండ జిల్లాలో ఇటీవల సీనియర్ జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు పెట్టిన తప్పుడు కేసును వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్,బండి విజయ్ కుమార్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుదుతాడి బాపురావు, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు టీవీ రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ తదితరులు శుక్రవారం హన్మకొండ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు బనాయించిన తప్పుడు కేసు వివరాలను వారు కలెక్టర్ కు వివరించారు. అనంతరం వరంగల్ కమీషనర్ ఆఫ్ పోలీస్ కు కూడా వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ,జర్నలిస్టు రాజేందర్ గతంలో దాదాపు పదేండ్లు వివిధ పత్రికల్లో రిపోర్టర్ గా పనిచేశారని, ప్రస్తుతం సొంత పత్రికను నడుపుతున్నారని తెలిపారు. ఇటీవల ఐనవోలు తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై రాజేందర్ పత్రికలో వరుస కథనాలు ప్రచురించారని తెలిపారు. దీనిని మనసులో పెట్టుకున్న ఐనవోలు తహశీల్దార్ రాజేందర్ పై కుట్రపన్ని పథకం ప్రకారం ఓ యూట్యూబర్ సహాయంతో పోలీసులతో కుమ్మక్కై కావాలని తప్పుడు కేసు నమోదు చేయించి జైలుకు పంపించారని ఆరోపించారు. నీతి, నిజాయితీతో వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడం సరైంది కాదని అన్నారు. కావాలని ఒకరిద్దరు రాజేందర్ పై సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలు చేస్తున్న యూట్యూబర్ ను వదిలేసి ఏ తప్పు చేయని జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు అక్రమంగా కేసు బనాయించి వేధిస్తున్నారని అన్నారు. ఈ కుట్రపూరిత అక్రమ కేసు వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు పెట్టిన కేసును ఉపసంహరింపజేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఐనవోలు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన భూములు, ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్ లపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. జర్నలిస్టులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులకు బాధ్యులైన ఐనవోలు తహశీల్దార్, ఎస్ ఐలను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి జర్నలిస్టు దామెర రాజేందర్ పై అక్రమ కేసు తొలగించక పోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొలమాని గోపాల్, పాలడుగుల సురేందర్, సభ్యులు శంకర్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలు ర్యాగింగ్ ,ఈవ్టీజింగ్, హింసకు గురి అయినట్లయితే జిల్లా షీ టీమ్ ను సంప్రదించండి.

**-జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ .**

బెజ్జూర్ జులై 1 (వుదయం ప్రతినిధి): జిల్లాలోని మహిళలు, యువతులు ఎవరైనా హింసకు గురి అయినట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ శుక్రవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, చిన్నపిల్లల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం, భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యం గా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవీ టిజింగ్, ఫోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై షీ టీం , భరోసా టీం మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. మహిళలు పనిచేసే ప్రదేశాల్లో ఏదైనా హింసకు గురి అయినట్లయితే షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా జులై నెలలో షీటీం ద్వారా 108 హాట్స్పాట్ ప్రదేశాలను గుర్తించినట్టు, 25 అవేర్నెస్ ప్రోగ్రామ్స్, ద్వారా విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించామని మరియు 11 మందిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు, 05 పిర్యాదులలో 03 ఎఫ్.ఐ.ఆర్, 02 కేసులలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. చిన్న పిల్లలు, మహిళల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. మహిళలు సామాజిక మాద్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫోటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా మహిళలు ,పిల్లలు హరాస్మెంట్ గురి అయినట్లు గమనిస్తే, పోలీసులను నేరుగా సంప్రదించలేని వారు షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా రెండు షి టీమ్ లు పనిచేస్తున్నాయని, ఆసిఫాబాద్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670564, కాగజ్నగర్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670565 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు.

# మహిళకు ఆర్థిక సహాయం అందించిన దహెగాం పోలీసులు.

బెజ్జూర్ జులై 1 ( వుదయం ప్రతినిధి ): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం పోలీస్ స్టేషన్ పరిధిలో, వర్షాకాలం ప్రభావంతో పాటు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఒక మహిళకు దహెగాం ఎస్.ఐ విక్రమ్ స్పందించి మూడు వేల రూపాయల ఆర్థిక సహాయం ను పోలీస్ స్టేషన్ సిబ్బంది తో కలిసి అందించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ ,అదనపు ఎస్పీ, కాగజ్నగర్ డి.ఎస్.పి సీఐ ఆదేశాల మేరకు అనారోగ్యంతో బాధపడుతున్న పేద మహిళలకు ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు.





ఖానాపురం ఆగస్టు 1 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ తప్పదని పలువురు అధికారులు తెలిపారు. మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన నూనె వెంకటయ్య వీఆర్ఏ స్థాయి నుంచి వీఆర్వో జూనియర్ అసిస్టెంట్ వరకు వివిధ బాధ్యత నిర్వహించి 2025 జూలై 31న పదవీ విరమణ పొందడం జరిగినట్లు పదవి విరమణ పొందిన జూనియర్ అసిస్టెంట్ తెలిపారు. జడ్పీ హాల్లో జూనియర్ అసిస్టెంట్ పదవి విరమణ సమావేశం ఏర్పాటు చేసి పదవీ విరమణ పొందిన జూనియర్ అసిస్టెంట్ వెంకటయ్యసమ్మక్క దంపతులను శాలువాలతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ కల్పన, ఏవో విజయనిర్మల, ఇన్చార్జ్ ఎంపీడీవో సునీల్ కుమార్ రాజ్, ఇన్చార్జి రిటైర్డ్ ఎంఈఓ కొలిశెట్టి పూర్ణచందర్రావు, రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్ అన్నం ప్రసాద్, జడ్పీ కార్యాలయ అధికారులు నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైర్ బస్ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక.



మెట్ పల్లి ఆగస్టు 01 (వుదయం విలేఖరి) మెట్పల్లి హైర్ బస్ డ్రైవర్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం నిర్వహించగా ఇట్టి ఎన్నికల్లో నూతన అధ్యక్షులుగా సోగాల అంజి గౌరవాధ్యక్షులుగా ఎస్.కె జహీర్ ఉపాధ్యక్షులుగా మాడవేణి శ్రీకాంత్ కోశాధికారిగా కంచర్ల మధు జెర్రీ జగన్ సెక్రటరీగా సాజిద్ జనరల్ సెక్రటరీగా సుద్దాల వినోద్ సలహాదారులుగా కోల సత్యం రుద్ర శంకర్ తులసి సాయి ప్రసాద్ రఫీక్ అసిఫ్ కేంగర్ల శ్రీను గ్రూప్ ఆర్గనైజర్స్ నల్ల రాజకుమార్ సిహెచ్ సంఘ మహేశ్వర్ వాసన ప్రవీణ్ బస్టాండ్ క్లీనర్ ఇన్చార్జ ఎండి అశ్వక్ కార్యవర్గ సభ్యులు శ్రీను శ్రీకాంత్ చిలుక అవినాష్ మనోజ్ విజయ్ వినోద్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు అంజి మాట్లాడుతూ హైర్ బస్ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు

# అంగన్వాడి కేంద్రాలు రెసిడెన్షియల్ పాఠశాలలో సంక్షేమ హాస్టలకు కోడిగుడ్ల సరఫరా టెండర్



జగిత్యాల ఆగస్టు 01 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలో వివిధ శాఖల ద్వారా నడపబడుతున్న అంగన్వాడి కేంద్రాలకు రెసిడెన్షియల్ పాఠశాలలకు సంక్షేమ హాస్టల్ కు కోడిగుడ్లు ఎక్స్లుట్ మిడ్ డే మీల్స్ సరఫరా చేయుటకు టెక్నికల్ బిడ్ ను ఈ టెండర్ ద్వారా జిల్లా కలెక్టర్/చైర్మన్ జిల్లా కొనుగోలు కమిటీ జగిత్యాల ఆధ్వర్యంలో తెరవడం జరిగింది ఈ టెండర్ అందు ముగ్గురు ఫ్రైస్ బిడ్డర్స్ కోడిగుడ్లు సరఫరా చేయుటకు ఆన్లైన్లో బుక్ బెడ్ చేయడం జరిగింది బెడ్ అర్హతను బట్టి ఫ్రైడ్ బిడ్ %అబ% ఏది ఒకటి ఎనిమిది 2025 రోజున తెరిచి రేటు ఖరారు చేయబడును ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతా జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కే రాజకుమార్ జిల్లా కొనుగోలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఒప్పంద పద్ధతిన పనిచేసేందుకు దరఖాస్తుల స్వీకరణ.

బెజ్జూరు ఆగస్టు 1( వుదయం ప్రతినిధి ): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రం లోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకులవిద్యాలయంలో బోధించుటకు ఒప్పంద ప్రతిపాదికన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రత్యేక అధికారిని అరుణ తెలిపారు .ఎకనామిక్స్ బోధించుటకు ఎమ్ .ఏ ఎకనామిక్స్ బిఈడి, టెట్ అర్హాత కలిగిన వారు, నర్సింగ్ బోధించుటకు బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన మహిళ అభ్యర్థులు అర్హులని,ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 2వ తేదీ నుండి5వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు బెజ్జూర్ కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం లో సంప్రదించాలని ఈ అవకాశాన్ని అర్హాత కలిగిన ఆసక్తి ఉన్న అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# రోడ్లపై చెత్త వేస్తే.. భారీ జరిమానా

**-స్వచ్ఛ పీర్జాదిగూడ నిర్మాణానికి అధికారుల ప్రత్యేక చర్యలు**
**-చెత్త వేసిన వారికి ఫైన్ వేస్తున్న మున్సిపల్ అధికారులు**
**-పరిసరాల పరిశుభ్రతలో ప్రజల సహకరించాలని తుంగతుర్తి రవి విజ్ఞప్తి**



మేడిపల్లి ఆగస్టు 1 (వుదయం ప్రతినిధి): మీరు రోడ్ల పైన,ఇంటి పరిసరాల్లో చెత్త వేస్తున్నారా? తస్మాత్ జాగ్రత్త! మున్సిపాలిటీ మూడో నేత్రం మిమ్మల్ని గమనిస్తుంది.దాంతో తప్పదు మీకు భారీ జరిమానా. ప్రభుత్వాలు,అధికారులు పరిసరాల పరిశుభ్రత పైన ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, ప్రతిరోజు చెత్తను సేకరించడానికి స్వచ్ఛ ఆటోలు ఏర్పాటు చేసిన కొందరు రోడ్ల పైన,కాలనీలలో కాళీ జాగాల్లో ఇష్టానుసారంగా చెత్తను పడేస్తుంటారు.దీంతో దోమలు విజృంభించి డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్,వంటి అనేక రోగాలకు దారితీస్తుంది.ఇలాంటి పరిస్థితులను అరికట్టేందుకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రోడ్లపై చెత్త వేసిన వారికి నిర్దాక్షిణ్యంగా జరిమానా విధిస్తున్నారు.ఈ సందర్భంగా పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి స్పందిస్తూ రోడ్లపై విచ్చలవిడిగా చెత్త వేస్తున్న వారికి ఫైన్ విధిస్తూ మున్సిపల్ అధికారులు చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమం అభినందనీయమని,స్వచ్ఛ పీర్జాదిగూడ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని, ఇంటి నుండి వెలువడే చెత్తను ప్రతి ఒక్కరూ విధిగా మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకు మాత్రమే వేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా మున్సిపల్ అధికారులు కూడా ప్రజలలో మరింత అవగాహన కల్పించి,రోడ్ల పైన చెత్త వేయకుండా మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో హైమాక్స్ లైట్స్ ప్రారంభం

**-కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమళ్ళ కృష్ణ**



వెల్దండ ఆగస్టు 1 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నిధులతో . హై స్కూల్ లో 2,00,000/- రెండు లక్షల రూపాయలతో హైమాక్స్ లైట్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో గుద్దటి లక్ష్మారెడ్డి, వరికుప్పల ఆంజనేయులు,నెంట శ్రీను, తిరుపతి నాయక్, తక్కళ్లపెల్లి కృష్ణయ్య, కనుక శివాదాసు, కొప్పు శేఖర్, %+%, శ్రీశైలం, బండి కృష్ణయ్య,రామనాథం,%ా%. యాదయ్య, సుధాకర్,మాజీ %ూదీ=% యూత్ ప్రెసిడెంట్ శేఖర్,అనిల్, మహేష్ అజారుద్దీన్, శివ,ప్రశాంత్, అరుణ్, రమేష్, భాస్కర్, సన్నీ తదితరులు పాల్గొన్నారు

# ఈస్ గాం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్.

బెజ్జూర్ ఆగస్టు 1 (వుదయం ప్రతినిధి ):కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ శుక్రవారం రోజు ఈస్ గాం పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో స్టేషన్ రికార్డులు, కేసుల ప్రోగ్రెస్, సీసీ కెమెరా పర్యవేక్షణ, ఆయుధాల భద్రత, స్టేషన్ పరిశుభ్రత తదితర అంశాలను సవివరంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజల్లో న్యాయం పట్ల విశ్వాసం పెంచేలా పని చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పని చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు చేపట్టే వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. అంతేకాక, స్టేషన్ పరిధిలో నేరాల నివారణకు గ్రామస్థాయిలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ ద్వారా, ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ తనిఖీలో జిల్లా ఎస్పీ గారితో కాగజ్ నగర్ డిఎస్పి రామానుజం ఉన్నారు.

# అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ -XI కార్యక్రమం.

**-జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ .**

కొమరం భీ ఆసిఫాబాద్ జిల్లా జూలై 1 ( వుదయం జిల్లా ప్రతినిధి ): బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి జులై నెలలో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్-%శ×% కార్యక్రమం ద్వారా అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో 48 మంది బాలకార్మికులను సంరక్షించడం జరిగిందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ శుక్రవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాల ద్వారా తప్పిపోయిన పిల్లలతో పాటుగా , బాలకార్మికులుగా పనిచేస్తున్న చిన్నారులను గుర్తించి వారిని రక్షించి పునరావాసం కల్పించడం జరిగిందని తెలియజేశారు. ఆపరేషన్ ముష్కాన్ -%శ×% ద్వారా 01 జులై మొదలయి 31 జులై వరకు, 48 మంది బాల కార్మికులను రెస్క్యూ చేయడం జరిగిందని, వీరిలో అసిఫాబాద్ డివిజన్ నుంచి 25 మంది (25 మంది బాలురు),కాగజ్ నగర్ డివిజన్ 23 మంది పిల్లలను (22 మంది బాలురు, 01 బాలిక) రెస్క్యూ చేసినట్టు తెలియజేశారు. 18 సంవత్సరాల లోపు లను పనిలో పెట్టుకుని వారికి పనిచేస్తున్న వారిపై 03 ఎఫ్.ఐ.ఆర్ కేసులు నమోదు చేస్తినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సబ్ డివిజన్ వారీగా లేబర్, ఉమెన్ %డ% చైల్డ్ వెల్ఫేర్, ఎడ్యుకేషన్, హెల్త్, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల మరియు పోలీస్ అధికారులతో కలపి టీం లు ఏర్పాటు చేసి జిల్లాలో విస్తృతంగా తనిఖీ చేయగా, 48 మంది బాల కార్మికులను సంరక్షించడం జరిగిందని తెలియజేశారు. సంరక్షించబడిన బాలల యొక్క పునరావాసం మరియు విద్యను కల్పించేలా మరియు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. బాలల హక్కులను కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, బాల కార్మికుల సమాచారం తెలిస్తే వెంటనే డయాల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం చేయడానికి సహకరించిన అన్ని శాఖల అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై పాటల రూపంలో ప్రజలకు సందేశం

మెదక్, ఆగస్టు 1(ఎ.ఎం.ఎస్): ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు తెలంగాణ సాంస్కృతిక కళాబృందం శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించరు. కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు ఖాజీపేట లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాబృందం సభ్యులు స్వచ్ఛ సర్వేక్షన్, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై పాటల రూపంలో ప్రజలకు సందేశం ఇచ్చారు. ప్రజలు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను తెలుసుకోవాలన్నారు.